TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

జాతీయ తెలుగు దిన పత్రిక

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 36 28-6-2025 శనివారం పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## పీవీ నరసింహారావు

# దేశ ప్రగతిని పరుగులు పెట్టించారు: సీఎం రేవంత్‌రెడ్డి




హైదరాబాద్:(సందేశం టైమ్స్) జూన్ 27 మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, రచయిత, ఆర్థిక సంస్కరణల పితామహుడు, భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ఆయనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్మరించుకున్నారు. ప్రధానిగా విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని ప్రగతి పథంలో నడిపించడంలోనూ, అన్ని రంగాల్లో ఆర్థిక సంస్కరణలతో దేశ ప్రగతిని పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకు దక్కుతుందని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(శుక్రవారం) ఓ ప్రకటన విడుదల చేశారు.నాడు పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేడు భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు దోహదపడుతున్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు ప్రవేశ పెట్టారని, నవోదయ విద్యాలయాలు పీవీ హయాంలోనే ఏర్పాటు చేశారని గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిగా సర్వేల్ రెసిడెన్షియల్ స్కూల్ నెలకొల్పి గురుకుల విద్యకు తొలి అడుగులు వేశారని ఉద్ఘాటించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.పీవీ స్ఫూర్తితోనే రాష్ట్ర విద్యా వ్యవస్థలో సమూల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేయడంతో పాటు, ప్రతి నియోజకవర్గంలో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం సంకల్పించిందని వ్యాఖ్యానించారు. అన్ని వర్గాల విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్య అందించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# హుస్నాబాద్ అభివృద్ధిపై మంత్రుల కీలక వ్యాఖ్యలు




సిద్దిపేట: (సందేశం టైమ్స్) జూన్ 27: హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని.. ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశామని తెలిపారు. అక్కన్నపేట నుంచి జనగాం వరకు నాలుగు లైన్‌ల రోడ్డు త్వరలోనే వస్తుందని అన్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హుస్నాబాద్ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఎల్లమ్మ చెరువు అభివృద్ధి, ఇంజనీరింగ్ కాలేజ్, టూరిజ్ ప్రాజెక్ట్‌లు ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు.

## మునుగోడు ఎన్నికల సమయంలో నా ఫోన్ ట్యాపింగ్



హైదరాబాద్:(సందేశం టైమ్స్) జూన్ 27: ఫోన్ ట్యాపింగ్ కేసులో బీజేపీ చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి (శుక్రవారం) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌లో సిట్ అధికారులకు తన వాంగ్మూలం ఇచ్చారు. ఈ క్రమంలో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్టేట్‌మెంట్‌ని సిట్ అధికారులు రికార్డ్ చేశారు. 2023 నవంబర్‌లో కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు సిట్ అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. మునుగోడు, దుబ్బాక, హుజురాబాద్ ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాపింగ్ అయినట్లుగా సిట్ అధికారులు చూపించారని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులకు స్టేట్‌మెంట్ ఇచ్చానని చెప్పారు. బీఆర్ఎస్ నుంచి బయటకు వచ్చాక తన ఫోన్ ట్యాపింగ్ జరిగిందని పేర్కొన్నారు ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.మునుగోడు, దుబ్బాక ఎన్నికల సందర్భంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి గుర్తుచేశారు.

## అసలు వ్యక్తులను గుర్తించి శిక్షించాల్సిందే: కాంగ్రెస్



హైదరాబాద్,(సందేశం టైమ్స్) జూన్ 27 ఫోన్ ట్యాపింగ్ కేసులో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ అధ్యక్షుడు దేవరాజు గౌడ్ సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారు. 2023 ఎన్నికల సమయంలో దేవరాజు గౌడ్ ఫోన్ ట్యాప్ అయ్యింది. దీంతో సిట్ అధికారుల నుంచి సమాచారం అందడంతో వాంగ్మూలం ఇచ్చేందుకు ఈరోజు (శుక్రవారం) జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయనికి దేవరాజు వచ్చారు. కాంగ్రెస్ నేత నుంచి సిట్ అధికారులు స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. సిట్‌కు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం దేవరాజు మీడియాతో మాట్లాడారు.సిట్ పిలుపు మేరకు వాంగ్మూలం ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన తెలిపారు. 2023 ఎలక్షన్ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లా నుంచి పోటీ చేశారని... అదే సమయంలో తాను కూడా ఆ జిల్లా గెలుపు బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు. తమ ప్రణాళికలు తెలుసుకునేందుకే ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని చెప్పారు. చట్టానికి వ్యతిరేకంగా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో తన ఇంటిలో అక్రమంగా సోదాలు చేశారని అన్నారు. ఎలక్షన్ టైమ్‌లో తన ఫోన్ ట్యాప్ అయినట్టు అనుమానం వచ్చిందని చెప్పుకొచ్చారు. ఆ టైంలో తనతో పాటు కుటుంబ సభ్యులు, అనుచరుల ఫోన్లు కూడా ట్యాపింగ్ చేసి ఇబ్బందులకు గురి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ వెనుక ఉన్న అసలు వ్యక్తుల్ని గుర్తించి శిక్షించాలని దేవరాజు గౌడ్ డిమాండ్ చేశారు.

## విద్యా ప్రమాణాలు

# మెరుగైన వసతులే ప్రామాణికం !

**ఇంజినీరింగ్ కళాశాలల ఫీజుల నిర్ణయంపై ప్రభుత్వం యోచన**

**గత విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ నివేదిక పరిశీలన**

**పరిగణనలోకి సుప్రీంకోర్టు తీర్పులు**

**ఆయా అంశాల అధ్యయనానికి కమిటీ నియామకం%ౌ.**

**నిర్దేశిత సమయంలోనే ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ ప్రారంభం**




హైదరాబాద్ :(సందేశం టైమ్స్) జూన్ 27: రాష్ట్రంలో ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల నిర్ణయంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఆయా కళాశాలల్లో బోధన సిబ్బంది, బోధన స్థాయి, కళాశాలల్లో ల్యాబ్‌లు, భవనాలు.. ఇతర వసతులు%ౌ% ఇలా ప్రతి ఒక్క అంశాన్ని క్షుణ్నంగా పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలనే భావనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది.

## కాంగ్రెస్ పాలనలో

# జూరాల ప్రాజెక్ట్ కు గ్రహణం : కెటీఆర్

హైదరాబాద్ (సందేశం టైమ్స్) జూన్ 27 సాగు, తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, ఈ చేతకానితనం వల్లే నిన్న జూరాలకు, నేడు మంజీరాకు ప్రమాద ఘంటికలు మోగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. గత మార్చి 22న స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్ (ఎస్డీఎస్ఓ) నిపుణుల బృందం మంజీరా బ్యారేజీని పరిశీలించి, దాని భద్రతపై ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని కేటీఆర్ గుర్తుచేశారు.

## నా ఫోన్ కూడా ట్యాప్ చేశారు!.. మంత్రి జూపల్లి



ఉమ్మడి ఆదిలాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 27: కేసీఆర్ ప్రభుత్వంలో తన ఫోన్ కూడా ట్యాపింగ్ జరిగిందని, తల తిక్క పనులతోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని, అందుకే కుప్పకూలిపోయిందని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫోన్ ట్యాపింగ్ లు చేయడం ఆదర్శ పాలన ఎట్లా అవుతుందనీ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో పాటు ఇతర అంశాల్లో కూడా కేసీఆర్

**రాజకీయ ముఖచిత్రాన్ని మారుస్తాం..**

ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందనే పూర్తి విశ్వాసం ఉందనీ మంత్రి జూపల్లి అన్నారు. పరిపాలన ద్వారా ఉమ్మడి జిల్లాలో కచ్చితంగా మార్పులు తెస్తామన్నారు. నాయకుల మధ్య విభేదాలు ఉంటే.. వాటిని తొలగించేందుకు కృషి చేస్తామన్నారు. అందరం కలిసి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు బీజేపీకి లేదన్నారు.

**తెలంగాణకు బీజేపీ చేసేందేమీ లేదు**

తెలంగాణకు బీజేపీ చేసిందేమి లేదని మంత్రి అన్నారు. ఆనాడు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మూడు రాష్ట్రాలను ఇచ్చి రాజకీయ ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదని, ఈనాడు కూడా నిధుల కేటాయింపులో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేస్తుందన్నారు. బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు అధిక నిధులు కేటాయిస్తూ.. తెలంగాణకు మొండి చేయి చూపుతున్నారని, తెలంగాణలోని ఏ ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసి, తెలంగాణ బిడ్డల ప్రాణ త్యాగాలను చూసి మానవీయ కోణంలో సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని గుర్తు చేశారు. అయితే కొట్లాడి సాధించుకున్న తెలంగాణను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. అవినీతి, నిర్బంధ, కుటుంబ, అప్రజాస్వామిక పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రాష్ట్రం అప్పులకుప్పగా మారిందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను

# హుస్నాబాద్ అభివృద్ధిపై మంత్రుల కీలక వ్యాఖ్యలు

ఇవాళ(శుక్రవారం) హుస్నాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో మంత్రులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియాతో మాట్లాడారు.హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా: మంత్రి పొన్నం ప్రభాకర్

'రెండు సంవత్సరాల కింద ఇదే వేదిక మీద బడిపండగ జరిగింది. అప్పుడు ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో లేదు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , కేబినెట్ మంత్రుల సహకారంతో శాతవాహన యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజ్ తరగతులు ఈ సంవత్సరం నుంచి ప్రారంభం అవుతున్నాయి. రూ.82.00 కోట్లతో 150 పడకల ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశాం. రూ.77.20 కోట్లతో రాజీవ్ రహదారి కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు రెండు వరుసల రహదారుల నుంచి నాలుగు వరుసల రహదారికి ఫేజ్ 2కు శంకుస్థాపన చేశాం. నూతనంగా రూ.11.50 కోట్లతో నిర్మించిన 50 పడకల మాతా శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించాం. ఫేజ్ -1 త్వరలోనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశాం. గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు జరుగుతున్నాయి. నన్ను గెలిపించిన హుస్నాబాద్ ప్రజల గౌరవాన్ని పెంచుతా. హుస్నాబాద్‌ని అభివృద్ధి అన్నిరంగాల్లో ముందుంచుతా. ఇక్కడికి వచ్చిన మంత్రులు హుస్నాబాద్ అభివృద్ధికి అభయం ఇవ్వాలి. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో పంట పెట్టుబడి సహాయం, ఇందిరమ్మ ఇళ్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్ ,రుణమాఫీ, ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం ఇలా ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం' అని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేస్తాం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హుస్నాబాద్‌లో మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రం ప్రారంభించామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి (%ఖశీఎఫ్అతీవసఎవ ఎవఅన్ఫ్ఖ =వసఎవ%) తెలిపారు. 250 పడకల ఆస్పత్రి, కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నాలుగు లైన్ల రోడ్డుకు శంకుస్థాపన చేశామని అన్నారు. పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. తెలంగాణ వస్తే గౌరవెల్లి ప్రాజెక్ట్ వస్తుందని హుస్నాబాద్ అభివృద్ధి జరుగుతుందని.. ఆనాడే పొన్నం ప్రభాకర్ తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశారని గుర్తుచేశారు. రూ.77 కోట్లతో హుస్నాబాద్ నుంచి సుందరగిరి వరకు ఫేజ్-2 కింద రెండు రోజుల్లో పనులు ప్రారంభిస్తామని వెల్లడించారు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.

కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

'సుందరగిరి నుంచి కొత్తపల్లి వరకు రూ.80 కోట్లతో నాలుగు వరుసల రహదారి వారం రోజుల్లో మంజూరు అవుతుంది.. దానికి పది రోజుల్లో పనులు ప్రారంభం అవుతాయి. 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు రైతుభరోసా కింద పంట పెట్టుబడి సహాయం అందించాం. ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో మొదటి తేదీన జీతాలు ఇస్తున్నాం. రూ.21 వేల కోట్లు రైతు రుణమాఫీ చేశాం. గత కేసీఆర్ ప్రభుత్వం ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. ఒక్క ప్రాజెక్ట్ నిర్మించలేదు. గత ప్రభుత్వం పదేళ్లలో గౌరవెల్లి ఎందుకు పూర్తి చేయలేదు. ఇప్పుడు పొన్నం ప్రభాకర్ గౌరవెల్లి ప్రాజెక్ట్ కాలువల పనులు వేగంగా పూర్తి చేస్తున్నారు.. త్వరలోనే పంట పొలాలకు సాగు నీరు అందిస్తాం. మీరు కలలు కన్నా హుస్నాబాద్ అభివృద్ధికి మేము అంత అండగా ఉంటాం. రాష్ట్రాన్ని విడగొట్టి హైదరాబాద్‌తో కూడిన తెలంగాణ ఇచ్చినందుకు ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క వార్డు మెంబర్ కూడా లేరు. తెలంగాణ కోసం సోనియా గాంధీ ఏపీలో పార్టీని త్యాగం చేశారు. హుస్నాబాద్‌లో ఇంకా అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించేవి చాలా ఉన్నాయి. మేము అంతా అండగా ఉంటాం. వచ్చే ఎన్నికల్లో పొన్నం ప్రభాకర్‌కి లక్ష ఓట్ల మెజారిటీ రావాలి. దాదాపు 15 కిలోమీటర్లు ర్యాలీ చేసిన మీకు ధన్యవాదాలు. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడం.. ఫారెస్ట్ అనుమతులు అయిపోయాయి... కాలువల పనులు వేగంగా జరుగుతున్నాయి. బండి సంజయ్ ఈరోజు(శుక్రవారం) హుస్నాబాద్‌లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలకు హాజరుకాలేకపోతున్నానని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి బండి సంజయ్ సహకరిస్తారని ఆశిస్తున్నాం' అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

## విద్యా ప్రమాణాలు

# మెరుగైన వసతులే ప్రామాణికం !

కృత్రిమ మేధ (ఏఐ) వంటి కోర్సులు సాంకేతిక రంగంపై బలమైన ప్రభావం చూపుతున్న నేపథ్యంలో తెలంగాణలోని ఇంజినీరింగ్ కళాశాలలు ప్రపంచ స్థాయి ప్రమాణాలతో పోటీ పడేలా ఉండాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. మారుతున్న మార్కెట్ అవసరాలకు తగినట్లు కళాశాలలు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతూ ప్రణాళికబద్ధంగా ముందుకువెళ్లేలా వ్యవస్థను రూపొందించాలని ప్రభుత్వం యోచిస్తోంది.ఈ క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఇంజినీరింగ్ కళాశాలల్లో మెరుగైన వసతులు, బోధన సిబ్బంది, ల్యాబ్‌లు.. ఏఐసీటీఈ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలని ఆశిస్తున్నారు. ఫీజుల నిర్ణయానికి వీటినే ప్రాతిపదిక తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.ఫీజుల నిర్ణయానికి సంబంధించి ఇస్లామిక్ అకాడమీ ఆఫ్ ఎడ్యుకేషన్ వర్సెస్ కర్ణాటక, పీఏ ఇనాందార్ అండ్ అదర్స్ వర్సెస్ మహారాష్ట్ర కేసుల్లో%ా% ఆయా కళాశాలల్లోని వసతులు, ల్యాబ్‌లు, లెక్చరర్లకు ఆ సంస్థ ఇచ్చే వేతనాలు, బోధన, బోధనేతర సిబ్బంది, కళాశాల భవిష్యత్ ప్రణాళికలు, కళాశాల ప్రమాణాల పెంపునకు తీసుకుంటున్న నిర్ణయాలను ప్రతిపాదిక చేసుకోవాలని సుప్రీంకోర్టు పేర్కొంది.ఫీజుల నిర్ణయంలో సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇంజినీరింగ్ కళాశాలల్లో వసతులు, బోధన సిబ్బంది.. ఇతర వ్యవహారాలపై గత ప్రభుత్వం విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ శాఖతో తనిఖీలు చేయించింది. ఆ శాఖ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి నివేదిక రూపొందించింది.కానీ గత ప్రభుత్వం ఆ నివేదికపై ఎటువంటి చర్య తీసుకోలేదు. కానీ తమకు నచ్చిన కళాశాలలకు ఫీజులు పెంచుకునే అవకాశాన్ని కల్పించి.. మరికొన్ని కళాశాలలకు మాత్రం పక్షపాత వైఖరితో మొండి చేయి చూపింది.ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఆ నివేదిక పరిశీలనతో పాటు ఇంజినీరింగ్ కళాశాలల్లో అందుతున్న విద్యా ప్రమాణాలను మదింపు చేసి ఫీజులపై నిర్ణయం తీసుకునేందుకు ఒక కమిటీని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అదే సమయంలో ఇంజినీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కౌన్సెలింగ్ ప్రక్రియను నిర్దేశిత సమయంలోనే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## కాంగ్రెస్ పాలనలో

# జూరాల ప్రాజెక్ట్ కు గ్రహణం : కెటీఆర్

ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. ఆ నివేదికను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం క్షమించరాని నేరమని మండిపడ్డారు. ఊహించని వరద ప్రవాహం కారణంగా మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లకు పగుళ్లు వచ్చిన తరహాలోనే, మంజీరా బ్యారేజీపై కూడా వరద ఒత్తిడి పెరిగి పిల్లర్లకు పగుళ్లు వచ్చాయని, అప్రాన్ కొట్టుకుపోయిందని, స్పిల్‌వే దెబ్బతిన్నదని ఎస్డీఎస్ఓ నివేదిక స్పష్టంగా హెచ్చరించినా ముఖ్యమంత్రి మొద్దునిద్ర వీడకపోవడం దారుణమని విమర్శించారు.

ఎన్డీఎస్ఏ నివేదిక ఇచ్చినా మేడిగడ్డ మరమ్మతులు చేపట్టకపోవడం, ఇప్పుడు ఎస్డీఎస్ఓ హెచ్చరించినా మంజీరాను పట్టించుకోకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వానికి, దుర్మార్గపు వైఖరికి నిదర్శనమని కేటీఆర్ నిప్పులు చెరిగారు. "మేడిగడ్డ బ్యారేజీలోని రెండు పిల్లర్ల పగుళ్లపై నానా యాగీ చేసిన కాంగ్రెస్, బీజేపీ నేతలు.. ఇప్పుడు మంజీరా పిల్లర్లకు వచ్చిన పగుళ్లపై కనీసం స్పందించకపోవడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రాజెక్టులపై కక్ష గట్టి, చిన్నపాటి మరమ్మతులు కూడా చేయకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు.

రానున్న రోజుల్లో ఎగువ నుంచి మంజీరాలోకి వరద ఉద్ధృతి పెరిగితే బ్యారేజీ మరింత ప్రమాదంలో పడే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు పక్కనపెట్టి మేడిగడ్డ, మంజీరా బ్యారేజీలకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కేవలం రాజకీయ కక్ష సాధింపులతో కాలం గడుపుతూ తాగు, సాగునీటి ప్రాజెక్టులను నిర్వీర్యం చేస్తే సీఎం రేవంత్ రెడ్డిని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చరిత్ర క్షమించదని కేటీఆర్ హెచ్చరించారు. చివరగా ఆయన 'జై తెలంగాణ' అని తన ప్రకటనను ముగించారు.

# హుస్నాబాద్ అభివృద్ధిపై మంత్రుల కీలక వ్యాఖ్యలు

నెరవేరుస్తున్నారు.

ఆదిలాబాద్ రిమ్స్ అధ్వానం

ఆదిలాబాద్ లోని రాజీవ్ గాంధీ మెడికల్ కళాశాల లో అపరిశుభ్రతతో రోగులు ఇక్కట్లు పడుతున్నా పట్టించుకోవడం లేదని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రిమ్స్ ఆస్పత్రిని సందర్శించి ఐసీయూ, బ్లడ్ బ్యాంక్, జనరల్ అవుట్ పేషెంట్స్ విభాగాన్ని పరిశీలించారు. ఆస్పత్రిలో అడుగడుగునా అపరిశుభ్రత నెలకొనడం చూసి మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. రిమ్స్ పారిశుద్ధ్య కాంట్రాక్టర్ పై వెంటనే చర్యలు తీసుకోవాలని డీన్ ను ఆదేశించారు. మంత్రి జూపల్లి రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి (ని సందర్శించి రోగుల బాగోగులను అడిగి తెలుసుకున్నారు.

యాంటీ డ్రగ్స్ పై పోలీసుల 5 కె రన్

మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన 5కె రన్ కు విశేష స్పందన లభించింది. డ్రగ్స్ పై ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా యుద్ధం చేయాలని మంత్రి జూపల్లి పిలుపునిచ్చారు. ఇందిరా ప్రియదర్శిని స్టేడియం నుండి నిర్వహించిన భారీ పరుగు ర్యాలీలో మంత్రి జూపల్లి, ఎంపీ నగేష్, కలెక్టర్ రాజార్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఎస్పీ కాజల్ సింగ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, వేడమ బొజ్జు, ఎమ్మెల్సీ దండే విట్టల్, రిమ్స్ మెడికోలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మునుగోడు ఎన్నికల సమయంలో నా ఫోన్ ట్యాపింగ్

చట్టవిరుద్ధంగా తన ఫోన్ ట్యాపింగ్ చేశారని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్నాళ్లకు వ్యతిరేకత వచ్చిందని.. దాంతో అభద్రత భావంతో తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని అన్నారు. తన ఆఫీస్‌లో వారెంట్ లేకుండా వచ్చి కొందరు పోలీస్ అధికారులు దౌర్జన్యం చేసి.. ఫోన్ ట్యాపింగ్ చేశారని వెల్లడించారు. గత డీజీపీ మహేందర్‌రెడ్డి తన ఫోన్ ట్యాపింగ్ చేయించారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో తనతో పాటు తన అనుచరుల మూవ్‌మెంట్‌ని కూడా పసిగట్టారని చెప్పారు. తన స్నేహితుడు బంగారం కొన్న రూ.72 కోట్లను పోలీసులు పట్టుకున్నారని.. అవి తన డబ్బులు అన్నట్లుగా ఫోన్ ట్యాపింగ్ చేసి బెదిరించారని తెలిపారు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి.

# ఫోన్ ట్యాపింగ్.. రోజుకొకరి విచారణ.. ఇదేమన్న డైలీ సీరియలా: ఎంపీ రఘునందన్

హైదరాబాద్, (సందేశం టైమ్స్) జూన్ 27: దుబ్బాక ఉప ఎన్నికలతోనే ఫోన్ ట్యాపింగ్ ప్రారంభమైందని.. మొట్ట మొదటిసారిగా తన ఫోన్ ట్యాపింగ్ అయ్యిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు తెలిపారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ జరిగిందని డీజీపీకి అనేక సార్లు ఫిర్యాదు చేశానని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధంలేని కాంగ్రెస్ నాయకులను సిట్ పిలుస్తోందని.. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఫోన్ ట్యాపింగ్ అయ్యింది తనదన్నారు. మమ్మల్ని అడిగితే అన్ని వివరాలు ఇచ్చే వాళ్ళమన్నారు. ఫోన్ ట్యాపింగ్‌లో గాడిద గుడ్డు తప్ప చర్యలు ఉండవని.. కాంగ్రెస్, బీఆర్ఎస్ మూలాఖత్ అయ్యాయని విమర్శించారు. ఫిర్యాదు చేసిన తమను సిట్ ఎందుకు పిలవడం లేదని ప్రశ్నించారు. రోజుకు ఒక్కరిని మాత్రమే విచారణ చేయడానికి ఇదేమైనా డైలీ సీరియలా అని ప్రశ్నించారు. ఆధారాలు ఇచ్చే వాళ్లను పక్కన పెట్టి డైలీ సీరియల్ నడుపుతున్నారని విమర్శలు గుప్పించారు.కాంగ్రెస్‌పై విమర్శలు

కాంగ్రెస్ పార్టీకి ప్రచార ఆర్భాటాలు తప్ప మరొక్కటి లేదని దుయ్యబట్టారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం లేదన్నారు. బెదిరింపు కాల్స్‌పై విచారణ జరుగుతుందని పోలీస్ ఉన్నతాధికారులు చెప్పారని తెలిపారు. నియోజకవర్గానికి వెళ్లినప్పుడు సమాచారం ఇస్తే ఎస్కార్ట్, ముగ్గురు సిబ్బందిని ఇస్తామన్నారన్నారు. కాంగ్రెస్ 18 మాసాల పాలనపై సమీక్షించుకోకుండా రోజుకొక కొత్త కథతో ముందుకు వస్తోందని మండిపడ్డారు. జీహెచ్ఎంసీ మేయర్ ఐదు రూపాయల భోజనం పేరు మారుస్తున్నట్లు ప్రకటించారని.. అన్నపూర్ణ క్యాంటీన్ పేర్లను ఇందిరమ్మ పేరు పెట్టడం దౌర్భాగ్యమన్నారు. ఇందిరమ్మ పేరు చెబితే ఎమర్జెన్సీ గుర్తుకు వస్తుందనే ఇంగిత జ్ఞానం లేకుండా ఇందిరమ్మ పేరు పెడుతున్నారంటూ ఫైర్ అయ్యారు.

మేయర్ దృష్టి పెట్టాల్సింది కుక్కల బెడద, సమస్యలపైన కానీ పేర్ల మార్పు మీద కాదు అంటూ హితవుపలికారు. పథకాల పేర్లు మార్చడాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం బంద్ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు కాంగ్రెస్ కార్యకర్తలకు తప్పితే ఇళు ్ళ లేని వాళ్లకు ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలకు సవాల్ విసురుతున్న.. ఇళ్లులేని వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చారని నిరూపించాలన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలోని ఏ ఒక్క గ్రామానికైనా వెళ్లి పరిశీలించాలన్నారు. 'కవిత ఎవ్వరూ.. కవిత బీసీనా. అధికారంలో ఉన్న పదేళ్లు ఎందుకు బీసీలు గుర్తుకురాలేదు. బీసీలకు అధ్యక్ష పదవి, ఎల్పీనేత పదవులు ఇవ్వకుండా బీసీ ఉద్యమం చేస్తామంటే ఎట్లా? మతపరమైన రిజర్వేషన్లు తొలగిస్తే.. రాజ్యాంగ సవరణ చేస్తాం' అని ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు.

# బనకచర్ల పై ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించండి

## అఖిలపక్షం, మేధావుల అభిప్రాయాలు తెలుసుకోండి

## పోలవరం-సోమశిల అనుసంధానంగా చేపట్టండి

## సీఎంకు ఆలోచనాపరుల వేదిక బహిరంగ లేఖ



అమరావతి, (సందేశం టైమ్స్) జూన్ 27:: పోలవరం-బనకచర్ల అనుసంధాన పథకంపై సీఎం చంద్రబాబు నిరంకుశంగా గాకుండా ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకెళ్లాలని 'ఆలోచనాపరుల వేదిక' డిమాండ్ చేసింది. ఈ వేదిక తరఫున రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, సాగునీటి రంగ నిపుణుడు, విశ్లేషకుడు టి.లక్ష్మీనారాయణ, రైతు సేవా సంస్థ అధ్యక్షుడు అక్కినేని భవానీప్రసాద్, రిటైర్డ్ ఈఎన్సీ కంభంపాటి పాపారావు శుక్రవారం ఆయనకు లేఖ రాశారు. కీలకమైన సమస్యలపై సంబంధిత రంగాల నిపుణులు, మేధావులు, రాజకీయపక్షాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవలసిందేనని స్పష్టం చేశారు. పోలవరం-బనకచర్లపై తమ ఆలోచనలను ముఖ్యమంత్రికి వెల్లడించాలనుకుంటుంటే ఆయన సమయం దొరకడం లేదని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రధానమైన 12 అంశాలతో బహిరంగ లేఖ రాస్తున్నామన్నారు. బనకచర్ల పథకాన్ని విరమించుకుని దానిని పోలవరం-సోమశిల అనుసంధా పథకంగా చేపట్టాలని కోరారు. బొల్లాపల్లి రిజర్వాయరు మీదుగా ప్రకాశం జిల్లాలోని నాగార్జున సాగర్ రెండో దశ ప్రతిపాదిత ఆయకట్టుకు, వెలిగొండ ప్రాజెక్టు ప్రధాన రిజర్వాయరు నల్లమల సాగర్‌కు నీటిని అందిస్తూ సోమశిలకు అనుసంధానించి సోమశిల ఆయకట్టుకు.. కండలేరు ద్వారా నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని తెలుగుగంగ, గాలేరు-నగరి ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన ఆయకట్టుకు నీటిని అందించవచ్చని పేర్కొన్నారరు. తద్వారా కృష్ణాజలాలపై ఒత్తిడి తగ్గించవచ్చని సూచించారు. పెన్నా నీటిని ఆదా చేసి, రాయలసీమ ప్రాజెక్టులకు అందించవచ్చని తెలిపారు.

# భార్యాభర్తలను కట్టేసి.. 25 తులాల బంగారం దోచుకెళ్లిన దుండగులు




శ్రీసత్య సాయి జిల్లా (సందేశం టైమ్స్) జూన్ 27: హిందూపురం మండలంలోని కిరికెరలో జరిగిన దోపిడీ ఘటన స్థానిక ప్రజల్లో భయాందోళన సృష్టించింది. నిత్యానంద రెడ్డి ఆయన భార్య ఓమలను బంధించి, ఇంట్లో ఉన్న 25 తులాల బంగారం దుండగులు దోచుకెళ్లారు. ఈ ఘటన అర్ధరాత్రి సమయంలో జరిగింది. నిత్యానంద రెడ్డి ఆయన భార్య ఓమ ఇంట్లో ఉన్నప్పుడు అనుకోకుండా పలువురు దుండగులు వారి ఇంట్లోకి ప్రవేశించారు. ఆ క్రమంలో వారిద్దరిని బంధించి, ఇంట్లో ఉన్న పసిడిని దోచుకెళ్లారు. సమాచారం అందుకున్న పోలీసులు, వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు.ప్రాథమిక విచారణలో దుండగులు ఉత్తరాది రాష్ట్రాల నుంచి వచ్చిన వారిగా అనుమానిస్తున్నారు. వారు హిందీలో మాట్లాడారని, ఎవరినో చంపడానికి వచ్చామని చెప్పినట్లు సమాచారం. ఈ విషయం తెలిసిన స్థానికులు మరింత భయాందోళన చెందుతున్నారు. డీఎస్పీ మహేష్, హిందూపురం సీఐ ఆంజనేయులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. భార్యభర్తలను ప్రశ్నించి, దోపిడీకి సంబంధించిన మరింత సమాచారం సేకరించారు. పోలీసులు, దోపిడీకి సంబంధించిన ఆధారాలను సేకరించడానికి స్థానిక సీసీ టీవీ ఫుటేజీని కూడా పరిశీలిస్తున్నారు. ఈ దోపిడీ ఘటన గ్రామంలో భద్రతా వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తించింది. ప్రజలు తమ భద్రత గురించి ఆందోళన చెందుతున్నారు. గ్రామంలో ఈ తరహా దోపిడీలు జరగడం స్థానికుల్లో భయాన్ని కలిగిస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వారు దుండగుల గుర్తింపు కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని అధికారులు సూచించారు. కొత్త వ్యక్తులు లేదా ఎవరైనా అనుమానిత వ్యక్తులు కనిపించినా, ఏదైనా జరిగినా వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు.

# మెరిట్ ఎస్సీ,ఎస్టీలను పరిగణించరాదు

## సచివాలయ పదోన్నతులపై మార్గదర్శకాలు



అమరావతి,(సందేశం టైమ్స్) జూన్ 27: సచివాలయంలో సెక్షన్ ఆఫీసర్లు, అసిస్టెంట్ సెక్రటరీలు, జాయింట్ సెక్రటరీలు, అడిషనల్ సెక్రటరీల్లో (నాన్ కేడర్) ఎస్సీ, ఎస్టీ అధికారుల పదోన్నతులపై సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని మార్గదర్శకాలు రూపొందించింది. అవి ఇలా ఉన్నాయి. మెరిట్, సీనియారిటీ ద్వారా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులు పొందిన పదోన్నతులను వారికిచ్చిన 15శాతం, 6శాతం రిజర్వేషన్లలో లెక్కించరాదు. మెరిట్ పోను మిగిలిన పోస్టుల్లో ఎస్సీ, ఎస్టీలకు వరుసగా 15, 6శాతం రిజర్వేషన్లు కల్పించాలి. ప్యానల్ సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు పూర్తిగా అమలైతే వాటిని సమీక్షించాల్సిన అవసరం లేదు. అయితే ఈ రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదు. ఏదైనా కేటగిరీలో ఎస్సీ,ఎస్టీలు సరిపోయినంత మంది లేకుంటే, జనరల్ సీనియారిటీని పరిగణనలోకి తీసుకోవాలి. వీటితోపాటు మరికొన్ని మార్గదర్శకాలు ఉన్నాయి.

# విజయవాడలో మరో భారీ మోసం.. రంగంలోకి దిగిన పోలీసులు

విజయవాడ,(సందేశం టైమ్స్) జూన్ 27: ప్రజల ఆశలే పెట్టుబడిగా చేసుకుని పలువురు వ్యక్తులు పలు సంస్థలు స్థాపిస్తున్నారు. వారి నుంచి భారీగా పెట్టుబడుల రూపంలో నగదు దండుకుని ఆ తర్వాత.. ఆ సంస్థలను అర్థాంతరంగా మూసేస్తున్నారు. తాజాగా అలాంటి సంఘటన విజయవాడ నగరంలో చోటు చేసుకుంది. తమ సంస్థలో పెట్టుబడులు పెడితే.. అధిక వడ్డీ చెల్లిస్తామంటూ అద్విక ట్రేడింగ్ కంపెనీ ప్రచారం నిర్వహించింది. అందులో భాగంగా రూ. లక్ష పెట్టుబడి పెడితే.. నెలకు రూ. 6 వేలు చొప్పున వడ్డీ చెల్లిస్తామని ప్రచారం చేపట్టింది.దీంతో భారీగా ప్రజలు.. ఆ ట్రేడింగ్ సంస్థకు పరుగులు తీశారు. ఆ క్రమంలో సదరు ట్రేడింగ్ కంపెనీకి అధిక మొత్తంలో నగదు చెల్లించారు. అయితే ఈ




ట్రేడింగ్ కంపెనీ వ్యవహారంపై పలువురిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విజయవాడ నగర పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ భారీ మోసం వెలుగులోకి వచ్చింది. అయితే ఈ ట్రేడింగ్ కంపెనీ నిర్వాహకుడు ఆదిత్యతోపాటు మరో వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే ఈ సంస్థలో రూ. 300 కోట్లు వరకు నగదు దాదాపు 1200 మంది పెట్టుబడిగా పెట్టినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు.

# ఆమె నా ప్రియురాలు పెళ్లాపండి

## సినీ ఫక్కీలో 'హల్దీ'ని అడ్డుకున్న యువకుడు.. ఆగిపోయిన వివాహం
## జీవితం నాశనం చేశాడంటూ పోలీసులకు యువతి ఫిర్యాదు


నెల్లూరు (సందేశం టైమ్స్) జూన్ 27: కల్యాణ మండపంలో బంధుమిత్రులు, పెళ్లి కొడుకు సమక్షంలో వధువుకు సంప్రదాయబద్ధంగా హల్దీ (నలుగు కార్యక్రమం) వేడుక జరుగుతోంది. ఇంతో ఓ యువకుడు సినీ ఫక్కీలో తన స్నేహితులతో వేదిక వద్దకు వచ్చాడు. 'పెళ్లి ఆపండి. నేనూ పెళ్లికూతురు పదేళ్లుగా ప్రేమించుకుంటున్నాం' అంటూ అక్కడే ఉన్న సారెపళ్లేన్ని కాలితో తన్నాడు. ఊహించని ఈ ఘటనతో అందరూ నిర్ఘాంతపోయారు. చివరికి పెళ్లాగిపోయింది. పోలీసుల సమాచారం మేరకు.. నెల్లూరులోని నవాబుపేట ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన యువతి లేగుంటపాడులో ఉంటున్న తన సమీప బంధువు ఇంటికి తరచూ వెళుతుండేది. ఈ క్రమంలో 2022లో నందవర్ధన్ అనే యువకుడితో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఇద్దరి పరిచయంపై ఇంట్లో తెలియడంతో ఆమె అతడితో మాట్లాడటం మానేసింది. దీంతో నందవర్ధన్ యువతి వెంటబడుతూ మాట్లాడక పోతే మనం తీసుకున్న ఫొటోలు అందరికీ చూపిస్తానని బెదిరించేవాడు. ఆమెకు



పెళ్లి సంబంధాలు వచ్చినా చెడగొట్టేవాడు. దీంతో యువతి కుటుంబ సభ్యులు నవాబుపేట స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు అతడిని పిలిపించి మందలించారు. ఈ క్రమంలో ఈ నెల 22న పెద్దలు యువతికి వివాహం నిశ్చయించారు. నగరంలోని ఓ కల్యాణ మండపంలో బంధువులు, పెళ్లికొడుకు సమక్షంలో హల్దీ కార్యక్రమం జరుగుతుండగా.. నందవర్ధన్ తన స్నేహితులతో అక్కడికి వచ్చాడు. పదేళ్లుగా తామిద్దరం ప్రేమించుకుంటున్నామంటూ యువతిని కాలితో తన్నడానికి ప్రయత్నించి అక్క డే ఉన్న సారెపళ్లేన్ని తన్ని దౌర్జన్యం చేశాడు. చివరికి పెళ్లి ఆగిపోయింది. దీంతో యువతి ఈనెల 27వ తేదీ రాత్రి వేదాయపాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# పెద్దాసుపత్రికి మూడు ఏసీలు విరాళం

## సూపరింటెండెంట్‌కు ఏసీలను అందజేస్తున్న మెడికవర్ హాస్పిటల్ కర్నూలు సెంటర్ హెడ్ వై. మహేశ్వరరెడ్డి



కర్నూలు(సందేశం టైమ్స్) జూన్ 27: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు కర్నూలు మెడికవర్ హాస్పిటల్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్స కింద మూడు ఏసీలను విరాళంగా అందించారు. ఉదయం కర్నూలు జీజీహెచ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లుకు చాంబర్‌లో మెడికవర్ హాస్పిటల్ కర్నూలు సెంటర్ హెడ్ వై.మహేశ్వరరెడ్డి ఏసీలను అందించారు. కార్యక్రమంలో అడ్మిని స్ట్రేటర్ పి.సింధు సుబ్రహ్మణ్యం, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ శివబాల పాల్గొన్నారు.

# 2.28 కోట్ల మందితో మెగా పీటీఎం 2.0

## జూలై 5న నిర్వహణకు నిర్ణయం



అమరావతి, (సందేశం టైమ్స్) జూన్ 27: మెగా పేరెంట్- టీచర్స్ మీటింగ్(పీటీఎం)-2.0ను జూలై 5న నిర్వహించాలని నిర్ణయించినట్లు సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. 61,135 విద్యాసంస్థల్లో 2,28,21,454 మంది హాజరవుతారని అంచనా వేస్తున్నామని వెల్లడించారు. 74.96 లక్షల మంది విద్యార్థులు, 3.32 లక్షల మంది ఉపాధ్యాయులు, 1.49 కోట్ల మంది తల్లిదండ్రులు, దాతలు, ఇతరులు పాల్గొంటారని పేర్కొన్నారు. దీనిపై ఆయన మార్గదర్శకాలు విడుదల చేశారు.పీటీఎం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మధ్య బంధాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా పురోగతి, ప్రవర్తన, సామాజిక సమస్యల అవగాహన వంటి అంశాలను టీచర్లు నేరుగా తల్లిదండ్రులకు వివరించే అవకాశం ఏర్పడుతుందన్నారు. గతేడాది మొదటిసారి మెగా పీటీఎం జరిగిందన్నారు. ఈ మెగా పీటీఎంలో విద్యార్థుల హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు అందిస్తారని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు పాఠశాలల పనితీరు, మౌలిక సదుపాయాలు, వాటిలో లోపాలు, కార్యాచరణ ప్రణాళికలను వివరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా కుటుంబ ఫొటో బూత్‌లు, డ్రీమ్ వాల్స్, పాజిటివ్ పేరెంటింగ్ సెషన్లు, అమ్మ పేరుతో మొక్క నాటడం లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని మార్గదర్శకాల్లో వివరించారు.డైరెక్టర్ విజయరామరాజు ఆదేశాలుపాఠశాలల పనివేళలు ఉదయం 9 నుంచి 4 గంటల వరకు ప్రధానోపాధ్యాయులతో ఎలాంటి సమావేశాలు నిర్వహించొద్దని ఆర్జేడీలు, డీఈవోలు, డీవైఈవోలను పాఠశాల విద్యాశాఖ ఆదేశించింది. ఈ మేరకు ఆ శాఖ డైరెక్టర్ వి.విజయరామరాజు ఉత్తర్వులు జారీచేశారు. తరగతులు నిర్వహించే సమయంలో సమావేశాలు పెట్టడం వల్ల బోధనకు అంతరాయం కలుగుతోందన్నారు.

# ఎరువు.. బరువు



## బస్తాపై రూ.50 అదనం
## %కాంప్లెక్స్ ఎరువు కొంటేనే ఇస్తామంటున్న డీలర్లు
## ఆర్థికభారంతో అవస్థలు పడుతున్న రైతులు

దేవనకొండ,(సందేశం టైమ్స్) జూన్ 27 మండలంలో దాదాపు 40 వేల ఎకరాల్లో పత్తి సాగుచేశారు. రైతుసేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో లేక వాటి ధరలు పెరిగిపోయాయి. దుకాణదారులు బస్తాపై రూ.50ల నుంచి రూ.వంద వరకు రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. అలాగే అదనంగా కాంప్లెక్స్ ఎరువు కొంటేనే ఇస్తామని షరతు విధిస్తున్నారు. దీంతో రైతులు అవస్థలు పడుతున్నారు.ప్రైవేటు దుకాణదారులు ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. యూరియా,14,35,15, 14,14,0,28 ,20,20,0,13 ఎరువులను కోనుగోలు చేసేందుకు దుకాణాలకు వెళ్తే అందుబా టులో లేవని దుకాణదారులు అంటున్నారు. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచి అమ్ముతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యూరియా ప్రభుత్వ ధర రూ.270లు కాగా డీలర్లు రూ.300ల వరకు వసూలు చేస్తున్నారు. అలాగే యూరియా కావాలంటే, కాంప్లెక్స్ ఎరువును కొంటేనే ఇస్తామని రైతులపై ఒత్తిడి తేస్తున్నారు.నాలుగు ఎకరాల్లో పత్తి సాగుచేశా. టర్నింగ్ వద్ద ఉన్న ఎరువుల దుకాణంలో 20,20,0,13 బస్తా ధర రూ.1300లు కాగా దుకాణాదారుడు రూ.1,350లు చెప్పాడు. దీంతో వెనక్కు వచ్చా. వ్యసాయాధికారులు చర్యలు తీసుకోవాలి.

# మైనింగ్ అక్రమాల పై ఉక్కుపాదం

## చిన్నతరహా ఖనిజాల అక్రమ తవ్వకం, రవాణాకు అడ్డుకట్ట.. మైనర్ మినరల్ నిబంధనల్లో కీలక సవరణలు



అమరావతి,(సందేశం టైమ్స్) జూన్ 27: రాష్ట్రంలో ఇసుక, మట్టి, గ్రావెల్, ఇతర చిన్న తరహా ఖనిజాల అక్రమ మైనింగ్, రవాణాను అరికట్టేందుకు ప్రభు త్వం కీలక నిర్ణయం తీసుకుంది. చిన్న తరహా ఖనిజాల కన్సెషన్ నిబంధనలకు పదునుపెడుతూ కీలక సవరణలు చేస్తూ గనుల శాఖ కార్యదర్శి ప్రవీణ్ ఉత్తర్వులు (జీవో 100) జారీ చేశారు. మేజర్ మినరల్స్ మైనింగ్‌లో అక్రమాలను గుర్తిస్తే కనీసం రూ.5 లక్షల జరిమానాతో పాటు ఖనిజం మార్కెట్ విలువ ఆధారంగా అపరాధ రుసుము వసూలు చేసేందుకు నిబంధనలు ఉన్నాయి. మైనర్ మినరల్స్‌లో ఇది లేదు. తాజాగా వీటిలోనూ భారీ పెనాల్టీలను తీసుకొచ్చారు. ఇసుక, మట్టి, రోడ్‌మెటల్, సున్నపురాయి తదితర ఖనిజాల అక్రమ మైనింగ్, రవాణాను గుర్తిస్తే.. వాటి మార్కెట్ విలువ ఆధారంగా భారీ స్థాయిలో అపరాధ రుసుము విధించనున్నారు. ఖనిజాలపై నేతలు, దళారులు కన్నేసి ముందే దరఖాస్తు చేసి రిజర్వ్ చేసుకోకుండా కఠినమైన నిబంధనలు తీసుకొచ్చారు. నిజంగా మైనింగ్ చేయాలనుకునేవారు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా లీజు దరఖాస్తు ఫీజులను భారీగా పెంచారు. ఇంతకు ముందు రూ.వెయ్యి ఫీజు చెల్లించి దరఖాస్తు వేసేవారు. దీంతో భారీసంఖ్యలో వచ్చేవి. ఫలితంగా లీజుల కోసం పోటీ ఉండేది. ఇప్పుడు సగటున ఏ దరఖాస్తు అయినా సరే రూ.10 వేలు ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వ, పట్టా, డీకేటీ భూముల్లో లీజులు కోరుకునేవారు సైతం ఒక్కో దరఖాస్తుకు 10 వేలు కట్టాల్సిందే. మైనింగ్ లీజు దక్కకపోయినా ఆ ఫీజు వెనక్కి ఇవ్వరు. ఈ పెంపుదల వల్ల కేవలం మైనింగ్ చేసేవాళ్లే దరఖాస్తుకు ముందుకొస్తారని ప్రభుత్వం భావిస్తోంది. లీజులకు సంబంధించి గనుల శాఖ నుంచి లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌వోఐ) తీసుకున్నవారు.. 15 రోజుల వ్యవధిలో ప్రీమియంలో తొలి వాయిదా చెల్లించాలని, మూడు రెట్ల వార్షిక డెడ్‌రెంట్ చెల్లించాలన్న నిబంధన తీసుకొచ్చారు.

# రూ.2వేల నోట్ల మార్పిడి
# ముసుగులో భారీ మోసం


తిరుపతి (సందేశం టైమ్స్) జూన్ 27 : రూ.రెండు వేల నోట్లు చెలామణిలో లేవు. తగు ఆధారాలు చూపి రిజర్వు బ్యాంకులో మార్చుకోవచ్చు. ఈ వెసులుబాటునే కొందరు తమ మోసానికి అస్త్రంగా వాడుకున్నారు. తమ వద్ద ఎక్కువ మొత్తంలో రూ.రెండు వేల నోట్లున్నాయని నమ్మించారు. తమకు రూ.500 నోట్లతో రూ.కోటి ఇస్తే.. రూ.రెండు వేల నోట్లు రూ.2.5 కోట్లకు ఇస్తామని మైండ్‌గేమ్ ఆడారు. అలా సూళ్లూరుపేటలో ఒకరిని నమ్మించి.. అతడికి రూ.2 వేల నోట్లు ఇవ్వకనే రూ.కోటి కొట్టేశారు. ఈ కేసును పోలీసులు ఛేదించి నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ వివరాలను ఎస్పీ హర్షవర్ధనరాజు తిరుపతిలో మీడియాకు వెల్లడించారు. శ్రీకాకుళం జిల్లా కాశిబుగ్గకు చెందిన అంబటి సంతోష్ అలియాస్ చిన్నస్వామి, ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన బర్రి రవితేజ, తిరుపతికి చెందిన కె.హేమకర్‌రావు, విశాఖపట్నంలోని కంచర్లపాల్లెంకు చెందిన మామిడి ఉమామహేష్ ముఠాగా ఏర్పడ్డారు. వీరు పలువురిని కలుస్తూ తమ వద్దనున్న రూ.రెండు వేల నోట్ల కట్టను చూపుతారు. రూ.లక్షకు రూ.500 నోట్లు ఇస్తే రూ.రెండు లక్షలకు సంబంధించి రెండువేల నోట్లు ఇస్తామని, మీకు రిజర్వు బ్యాంకులో ఎవరైనా తెలిసుంటే మార్చుకోవచ్చని చెబుతారు. ఎవరైనా వీరి మాయలో పడితే డబ్బు తీసుకుని, రూ.రెండు వేల నోట్లు ఇవ్వకుండా పారిపోతారు. ఇలా గత నెలలో సూళ్లూరుపేటలో పలువురిని కలిసి 'డీల్' మాట్లాడారు. ఈ క్రమంలో మినీ ఏటీఎం నిర్వాహకుడు జగదీష్ వీరి వలలో పడ్డారు. రూ.కోటి ఇస్తే తాము రూ.రెండున్నర కోట్లకు రూ.రెండు వేల నోట్లు ఇస్తామని అతడిని వీరు నమ్మించారు. దీంతో అతడు రూ.కోటి సిద్ధం చేసుకున్నారు. గతనెల 7వ తేది



స్వాధీనం చేసుకున్న నగదును పరిశీలిస్తున్న ఎస్పీ హర్షవర్ధనరాజు

ఈ నిందితులు వాహనాల్లో సూళ్లూరుపేటకు చేరుకుని సమీపంలోని హైవే వద్దకు రమ్మని జగదీషకు చెప్పారు. అతడు రూ.కోటి బ్యాగుతో ఇద్దరు స్నేహితులతో కలిసి అక్కడికి వెళ్లారు. జగదీషతో ఉన్న ఇద్దరిని దగ్గరలో వున్న తమ గదికి వెళితే బాస్ (అంబటి సంతోష్) రూ.రెండువేల నోట్లు రూ.2.50 కోట్లు ఇస్తారని చెప్పి పంపారు. అనంతరం జగదీష్ వద్ద ఉన్న రూ.కోటి బ్యాగును అంబటి సంతోష్ పీఏనని చెప్పిన వ్యక్తి తీసుకుని కారులో పారిపోతుండగా, జగదీష్ అప్రమత్తమై ఆ కారు డోరును పట్టుకున్నారు. కారులోని నిందితులు అతడిని కిందకు నెట్టేసి పరారయ్యారు. మిగిలిన వారూ మరో రెండు వాహనాల్లో పలాయనం చిత్తగించారు. దీనిపై బాధితుడి ఫిర్యాదు మేరకు డీఎస్పీ చెంచుబాబుకు విషయం తెలిపి సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ కేసు నమోదు చేశారు. నిందితుల ఆచూకీ కోసం పలు కోణాల్లో దర్యాప్తు చేశారు.

# ఒంటరి ఏనుగు హల్‌చల్



రామకుప్పం, (సందేశం టైమ్స్) జూన్ 27 రామకుప్పం మండల అటవీప్రాంత జనానికి మూడ్రోజులుగా ఒంటరి ఏనుగు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. కొన్ని నెలలుగా ననియాల అటవీ లోతట్టు ప్రాంతంలో మకాం వేసిన ఈ ఏనుగు.. తోటలు, పొలాలపై దాడులు చేస్తూ భయాందోళనలకు గురిచేస్తోంది. గిట్టుబాటు ధరలేక మామిడి కాయలను చెట్లలోనే వదిలేస్తున్నారు. మాగిన కాయలు నేలరాలిపోతున్నాయి. ఈ పండ్ల వాసన పసిగట్టిన ఒంటరి ఏనుగు.. ననియాల, ఎస్.గొల్లపల్లె తదితర గ్రామాల సమీప తోటలు, పొలాలపై పడుతోంది. నేలరాలిన పండ్లను తింటూ, కాయల్ని నేలరాలుస్తోంది. కొమ్మలు విరిచేస్తోంది. ననియాలకు చెందిన చంద్రమోహన్ దంపతులు తమ పొలంలోని టమోటాలను కోసి రాత్రి అక్కడే ఉన్న షెడ్‌లో ఉంచి.. కాపలా ఉన్నారు. తెల్లవారు జామున మూడు గంటల ప్రాంతంలో ఒంటరి ఏనుగు వీరి పొలం వద్దకొచ్చింది. ఆ సమయంలో బహిర్భూమికని షెడ్ బయటకు వచ్చిన చంద్రమోహన్ భార్యను చూసి.. ఆమెవైపు వచ్చింది. దూరంనుంచే గమనించిన ఆమె పరుగున గ్రామానికి చేరుకుంది. షెడ్‌లోని చంద్రమోహన్ మాత్రం భయాందోళనతో అక్కడే నక్కి ఉండిపోయాడు. షెడ్ గోడను పాక్షికంగా కూల్చివేసిన ఏనుగు అక్కడినుంచి వెళ్లిపోవడంతో ఆయన తప్పించుకున్నాడు. రాత్రి తిరిగి గ్రామ సమీప పొలాలు, తోటలపై దాడి చేసింది. శంకరప్ప, నాగరాజు, బెంగుళూరుప్పకు చెందిన మామిడి తోటలు, వరి పొలాలపై పడింది. మామిడి చెట్ల కొమ్మలను విరిచేసింది. వరి పైరునూ తొక్కేసింది. ఈ ఏనుగును అటవీ లోతట్టు ప్రాంతం వైపు మళ్లించడానికి అటవీ అధికారులు, ట్రాకర్లు అష్టకష్టాలు పడాల్సి వస్తోంది. ఒక్కోసారి వారిపై తిరగబడుతోంది. బాణసంచా పేల్చినా జంకడం లేదని ననియాల అటవీ విభాగాధికారి హరికుమార్ తెలిపారు.

# డేంజర్‌లో డిగ్రీ!

- ☞ విద్యార్థులు రాక కళాశాలలు విలవిలల
- ☞ సంప్రదాయ డిగ్రీల కంటే వృత్తి విద్యపైనే ఆసక్తి
- ☞ ఉమ్మడి జిల్లాలో 82 కళాశాలల్లో 25 శాతం కంటే తక్కువ అడ్మిషన్లు
- ☞ నోటీసులు జారీ చేస్తున్న ఉన్నత విద్యా మండలి
- ☞ ఇప్పటికి మొదలు కాని అడ్మిషన్లు.. ఆందోళనలో యాజమాన్యాలు



(సందేశం టైమ్స్) జూన్ 27: జిల్లాలోని పేరు మోసిన ఓ డిగ్రీ కళాశాలలలో 15 ఏళ్ల క్రితం రెండు వేలకుపైగా విద్యార్థులు చదివేవారు. అక్కడ సీటు కావాలంటే మంచి మా ర్కులు రావాలి. లేదంటే రికమం డేషన్ ఉండాలి. ఫీజు సంగతి సరేసరి. అంత డిమాండ్ వుండేది. కాని, ఇప్పుడా కళాశాలలో విద్యార్థుల సంఖ్య 500లోపే. అడ్మిషన్స్ కోసం విద్యార్థు లను ఆకర్షించేందుకు జాబ్‌మేళాలు, ప్రత్యేక క్యాంపెయిన్‌లు చేయాల్సిన పరిస్థితి. ఇదే పరిస్థితే ఉమ్మడి పశ్చిమ లో చాలా కాలేజీల్లో నెలకొంది.

తాజాగా రాష్ట్ర ప్రభుత్వం 25 శాతంకంటే తక్కువ అడ్మిషన్స్ వున్న కళాశాలలపై దృష్టి సారించింది. రాబోయే రోజుల్లో పలు ఆంక్షలు విధించేందుకు ఆ తరహా కళాశాలల జాబితాను సిద్ధం చేసింది. వీటికి ఉన్నత విద్యామండలి నోటీసులు జారీ చేసింది. ప్రత్యేక కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని అందులో సూచించింది. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత వాటి అనుమతులపై స్పష్టత వస్తుంది. రాష్ట్ర వ్యాప్తంగా 4.55 లక్షల సీట్లు వుంటే ఇందులో 39 శాతం కూడా భర్తీ కావడం లేదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే డిగ్రీ కళాశాలలు డేంజర్ జోన్‌లో ఉన్నాయి. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు వృత్తి నైపుణ్య కోర్సుల వైపు మొగ్గు చూపడం, డిగ్రీ కోర్సులపై అయిష్టత వ్యక్తం చేయడంతో డిగ్రీ చదువులు ప్రశ్నార్థకంగా మారాయి. ఆచార్య నన్నయ్య యూనివర్శిటీ పరి?ధిలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా 208 కళాశాలలు ఉన్నాయి. వీటిలో అత్యధిక కళాశాలల్లో అడ్మిషన్స్‌లు లేక విలవిల్లాడుతున్నాయి. వీటి నిర్వాహకులు, యాజమాన్యాలు అడ్మిషన్స్ కోసం ఆశగా ఎదురుచూడటం, క్యాంపెయిన్లు, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నాయి. అయినప్పటికి ఆశించినంత ఫలితాలు ఉండడం లేదు.

**డేంజర్‌లో 82 కళాశాలలు**

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో 208 డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. వీటిలో 82 కళాశాలల్లో ఏదో ఒక కోర్సులో కాని, మొత్తం కోర్సుల్లో 25 శాతంకంటే తక్కువ అడ్మిషన్స్ ఉన్నట్టు విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించారు. 25శాతం కంటే తక్కువగా అడ్మిషన్స్ ఉన్న కళాశాలల అనుమతి రద్దు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. ఈ తరుణంలో నిర్వాహకులు అడ్మిషన్స్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఏడాది అడ్మిషన్స్ ఇంకా మొదలు కాకపోవడంతో కళాశాలల అనుమతులు పొందాలంటే ఆయా కోర్సుల్లో 25 శాతం మంది విద్యార్థులు చేరాల్సిన పరిస్థితి. డిగ్రీ చదవాలనుకున్న వారు ఎక్కువగా ఇంటర్ తర్వాత ఇతర వృత్తులు నేర్చుకుంటూ వేరేచోట జీతానికి పనిచేస్తూ దూరవిద్య ద్వారా డిగ్రీ చదివేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో చాలా డిగ్రీ కళాశాలలు రెగ్యలర్ డిగ్రీతోపాటు దూర విద్యా కోర్సులకు వారి కళాశాలల్లో అడ్మిషన్స్ తీసుకుంటున్నారు. వాటి ద్వారా ఏటా దూరవిద్యలో రెండు వేలకు పైగా విద్యార్థులు డిగ్రీలు పూర్తి చేస్తున్నారు. మరోవైపు జూన్ నెల ముగుస్తున్నా.. ఇప్పటికీ అడ్మిషన్లు మొదలు కాకపోవడంపైన ఆందోళన వ్యక్తమవుతోంది.

**ఆ రెండు గ్రూపులకే డిమాండ్..**

బీఏ, బీకాం, బీఎస్సీ, బీకాం కంప్యూటర్స్, బీఎస్సీ కంప్యూటర్స్, బీఏ హిస్టరీ వంటి 70 వరకూ బ్రాంచిలు ఉన్నాయి. అన్నింటిలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్, బీకాం కంప్యూటర్స్ కోర్సులకే అధిక డిమాండ్ ఉంది. మిగిలిన బ్రాంచిల్లో చేరేందుకు విద్యార్థులు ముందుకు రాకపోవడంతో వాటికి ప్రాధాన్యత సన్నగిల్లింది. ఆ కోర్సులకు ఏడాదికి రూ.20 వేలు చొప్పున మూడేళ్లకు రూ.60 వేలు ఖర్చవుతోంది.

# ఆ కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి

గుంతకల్లు, (సందేశం టైమ్స్) జూన్ 27: పట్టణంలో అభివృద్ధి పనులను పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. చైర్‌పర్సన ఎన భవాని అధ్యక్షతన గుంతకల్లు పురపాలక సంఘ సాధారణ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో టీడీపీ కౌన్సిలర్లు కే కృపాకర్, పవనకుమార్ గౌడు మాట్లాడుతూ.. పట్టణంలో కుక్కల బెడద అధికంగా ఉందని, ఇంజనీరింగ్ శాఖ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని, పట్టణంలో కనీసం రెండు రోజులకోసారైనా చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమా వేశంలో కమిషనర్ నయ్యాం అహ్మద్, కౌన్సిలర్లు అనూరాధ, గుడిపాటి ఆంజనేయులు, విద్యారాణి, నాగరత్న పాల్గొన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006